జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



గత సంవత్సరం కంటే ఈసారి
తగ్గిన ఐలోని మల్లన్న ఆదాయం

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 327 గురువారం 2 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# మీ.. ప్రోగ్రెస్ రిపోర్టు నా చేతుల్లో ఉంది

**మంత్రులు, ఎంపిలు, ఎంఎల్ఎలకు సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం**

- మీ పనితీరుకు సంబంధించిన సమస్త సమాచారంనా దగ్గర ఉన్నది
- ఎవరెవరు జనంలో ఉన్నారో నాకుతెలుసు
- నేను మారాను..మీరూ మారండి
- నేను కూడాప్రజలతో మమేకమవుతా
- కొత్త ఏడాది..కొత్తఆలోచనలతో ముందుకు వెళ్దాం
- పథకాలు పేదలకుఅందేలా చూడాలి
- ప్రజాప్రతినిధులుగా మొదటిసారిగెలవడం గొప్పకాదు
- స్థానిక సమరమే లక్షంగాక్యాడర్‌ను కలుపుకొని ముందుకు సాగాలి



హైదరాబాద్ జనవరి 1(జర్నలిస్ట్ వార్త ): :నేను మారాను%ౌ% మీరు కూడా మారాలని సిఎం రేవంత్‌రెడ్డి అన్నా రు. మీ పనితీరుకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టు ఉందని, పనితీరును అందరూ మెరుగుపరుచుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలతో పేర్కొన్నా రు. ఎవరెవరూ ప్రజల్లో ఉన్నారన్న విషయాల గురించి తనకు ఎప్పటికప్పుడు నివేదిక అందుతుందని, తాను కూడా ప్రజలతో మమేకం అవుతానని ఆయన అన్నారు. కొత్త ఏడాది కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలని సిఎం వారికి పిలుపునిచ్చారు. ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు అందేలా చూడాలని, పేదలకు ఈ పథకాలు అందేలా అం దరూ కృషి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి మంత్రు లు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. నూతన సంవత్సర వేడుకలకు భిన్నంగా కార్యాచరణ దిశగా బాధ్యతాయుతంగా ముందుకెళ్లాలని సిఎం వారికి సూచించారు.బుధవారం రేవంత్‌రెడ్డిని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు క లిసి నూ తన సంవత్సర శు భాకాంక్షలు తెలిపా రు.**మిగతాది** 2లో...

# 2025లో కేంద్ర కేబినెట్ తొలి సమావేశం...

## రైతుల కోసం కీలక నిర్ణయాలు!

**2025 తొలి కేబినెట్ భేటీని ప్రధాని మోదీ రైతులకు అంకితం చేశారన్న కేంద్రమంత్రి**

**ఫసల్ బీమా యోజనకు కేటాయింపులను రూ.69 వేల కోట్లకు పెంచుతూ కేబినెట్ ఆమోదం**

**డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350కే రైతుకు అందించే పథకం పొడిగింపుకు ఆమోదం**




కేంద్ర కేబినెట్ బుధవారం నాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 2025లో తొలి కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ప్రధాని నరేంద్రమోదీ రైతులకు అంకితం చేశారని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రైతుల సంక్షేమం గురించి ప్రధానంగా ఈ కేబినెట్ సమావేశంలో చర్చ జరిగిందన్నారు.పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. ఫసల్ బీమా యోజనకు కేటాయింపులను రూ. 69,515 కోట్లకు పెంచుతూ కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. అలాగే 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ. 1,350 చొప్పున రైతులకు అందించేందుకు రూ. 3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి వివరించారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామన్నారు. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే రైతన్నను చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. 2025లో జరిగిన తొలి కేబినెట్ సమావేశాన్ని రైతుల శ్రేయస్సు కోసమే అంకితం చేశామని తెలిపారు. రైతుల విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు



2లో.

# జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

సౌకర్యాలపై ప్రయాణీకులతో మంత్రి పొన్నం ఆరా



# చట్టప్రకారమే కూల్చివేతలు




భగీరథమ్మ, తౌతానికుంటలో అధికారులతో విచారించాం

సమావేశం నిర్వహించి,నోటీసులిచ్చాం

ముందస్తుసమయమిచ్చినా స్పందించలేదు

హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ జనవరి 1(జర్నలిస్ట్ వార్త ): నీటి వనరులు, ప్రభుత్వ భూములను రక్షించడాని కి హైడ్రా కట్టుబడి ఉంది, దాని ప్రయత్నాలలో చట్టాన్ని అనుసరిస్తూనే భగీరథమ్మ, తౌతానికుంట చెరువులోని ఆక్రమణలపై చర్యలు తీసుకొన్నదంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. ఈ మేరకు కమిషనర్ రంగనాథ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

మిగతా 2లో.

# ఈ కారు రేస్ కేసులో పసలేదు

తనను అరెస్ట్ చేయాలని రేవంత్ తపన

ఇప్పటికే అయిదుసార్లు ప్రయత్నించారు

ఈ కారు కేసు ఆరో ప్రయత్నం

తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్

2లో.



# జేఈఈ మెయిన్స్ పరీక్ష తేదీలను ప్రకటించిన ఎన్టీఏ




అఖిల భారత స్థాయిలో ఇంజినీరింగ్, ఇతర కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్స్ పరీక్ష తేదీలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నేడు ప్రకటించింది. జనవరి 22 నుంచి 30 వరకు జేఈఈ మెయిన్స్ పరీక్షలు జరుగుతాయని ఎన్టీఏ వెల్లడించింది.
కాగా, జేఈఈ మెయిన్స్ పరీక్షలు రెండు విడతల్లో జరుగుతాయి. మొదటి సెషన్ లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుంది. రెండో సెషన్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.
పరీక్షలకు మూడ్రోజుల ముందు అధికారిక పోర్టల్ నుంచి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

# శామీర్‌పేట,మేడ్చల్‌కు మెట్రో

ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి మేడ్చల్‌కు, పరేడ్‌గ్రౌండ్ స్టేషన్‌నుంచి శామీర్‌పేటకు రెండుకారిడార్ల నిర్మాణం

మూడు నెలల్లోడిపిఆర్‌ల తయారీ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గారూపొందించాలి

మెట్రో ఎండి ఎన్‌వివిఎస్‌రెడ్డికి సిఎం ఆదేశం

2లో.



# శామీర్‌పేట,మేడ్చల్‌కు మెట్రో

## ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి మేడ్చల్‌కు, పరేడ్‌గ్రౌండ్ స్టేషన్‌నుంచి శామీర్‌పేటకు రెండుకారిడార్ల నిర్మాణం

## మూడు నెలల్లోడిపిఆర్‌ల తయారీ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గారూపొందించాలి

### మెట్రో ఎండి ఎన్‌విఎస్‌రెడ్డికి సిఎం ఆదేశం

హైదరాబాద్ జనవరి 1(జర్నలిస్ట్ వార్త ):

హైదరాబాద్ ఉ త్తర నగరవాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శు భవార్త ప్రకటించా రు. మేడ్చల్, శామీర్‌పేట వరకు మెట్రో రైల్ పొ డిగించాలని సిఎం నిర్ణయించారు. దీంతో హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకుమెట్రో రైల్ కల నెరవేనున్నది. ఈ మేరకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు త యారు చేయాల్సిందిగా హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎస్ రెడ్డిని ఆదేశించారు. సికింద్రాబాద్ ప్యారడైజ్- మెట్రో స్టేషన్ నుంచి మేడ్చల్ వరకు (23 కిలోమీటర్లు)బీ పరేడ్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ (జూబ్లీ బస్టాండ్) నుంచి %-% శామీర్ పేట్ వరకు (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డిపిఆర్ తయారు చేయాల్సిందిగా సిఎం ఆదేశించినట్టు మెట్రోరైల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి బుధవారంవిడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మెట్రో రైల్ ఫేజ్-2 'బి' కారిడార్ అనుమతి కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసిందిగా సిఎం ఆదేశించినట్టు మెట్రోరైల్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. ఇలా ఉండగా బుధవారం మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి



దానకిషోర్, హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి ఎఎన్‌విఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డిపిఆర్ తయారీ పై సిఎం రేవంత్‌రెడ్డి చర్చించి ఈ మేరకు కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.

ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బన్డ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఒఆర్‌ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ నిర్మించనున్నారు. అదే విధంగా జెబిఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కారా?నా, తిరుమలగిరి, లోతుకుంట, అల్వాల్, బొల్లారం, హకింపేట్, తూముకుంట, ఒఆర్‌ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్ కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని సిఎం రేవంత్‌రెడ్డికి మెట్రో ఎండీ ఎన్‌విఎస్ రెడ్డి వివరించారు. గతంలో మల్కాజ్ గిరి ఎంపిగా ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్‌ల రూట్ మ్యాప్ లపై తనకు పూర్తి అవగాహన ఉందని సిఎం గుర్తు చేశారు. ఈ కొత్త మెట్రోరైల్ కారిడార్ రూట్ మ్యాప్ పై మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలను తీసుకోవలసిందిగా సిఎం ఆదేవించినట్లు ఎన్‌విఎస్ రెడ్డి తెలిపారు.

డిపిఆర్ మూడు నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సిఎం సూచించినట్లు ఎండి చెప్పారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం లాగే 'బి' భాగాన్ని కూడా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ అనుమతికి కోసం పంపించాలని సిఎం ఆదేశించడంతో డిపిఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్ ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి చెప్పారు.

# మీ.. ప్రొగ్రెస్ రిపోర్టు నా చేతుల్లో ఉంది

(మొదటి పేజి తరువాయి)

ప్రజాపాలన ఏర్పాటై సంవత్సరం పూర్తయిన సందర్భం గా సిఎం తనను కలిసిన మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భం గా సిఎం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల మొదటిసా రి గెలవడం గొప్ప కాదని, రెండోసారి గెలుపు అనే ది చాలా ముఖ్యమని, దానిని నిలబెట్టుకునేలా మ న పనితీరు ప్రజలకు కనబడాలని సిఎం వారితో పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కేడర్‌ను కలుపుకొని ముందుకెళ్లాలని, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి వారికి వివరించాలని సిఎం దిశా నిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలోనే మొదటి సంవత్సరం ప్రజా పాలనలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి సిఎం వారితో సమీక్ష చేశారు. తనను కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ముఖ్యంగా నూతనంగా గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపిలను ఉద్దేశించి సిఎం మాట్లాడారు.

బుధవారం స్వయంగా సిఎం రేవంత్ కొందరు మంత్రులకు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు ఫోన్లు చేసి నూతన సంవత్సరం సందర్భంగా వారితో మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా వారి వారి స్థాయిలో కింది నాయకులకు, కార్యకర్తలకు ఫోన్లు చేసి మాట్లాడాలని సిఎం వారి సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా కలిసికట్టుగా ఎటువంటి గ్రూపు తగాదాలు లేకుండా పనిచేయాలని సిఎం వారికి సూచించారు. చిన్నచిన్న గ్రూపు తగాదాలు ఉన్నా సర్దుకుపోయి ముందుకెళ్లాలని సిఎం రేవంత్ వారితో పేర్కొన్నారు. సమాజం పట్ల మరింత బాధ్యత పెంచుకోవాల్సిన అవసరం ఉందని సిఎం వారికి సూచించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ, సంతోషాలను నింపాలని సిఎం ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయన్ను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపి భువనగిరి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మహిళా నేతలు తదితరులు బుధవారం కలిశారు.

# జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా





హైదరాబాద్,జనవరి 1(జర్నలిస్ట్ వార్త ):

సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఎ÷-లాట్ ఫాం లను పరిశీలించారు. ఎ÷-లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

# ఈ కారు రేస్ కేసులో పసలేదు

### తనను అరెస్ట్ చేయాలని రేవంత్ తపన
### ఇప్పటికే అయిదుసార్లు ప్రయత్నించారు
### ఈ కారు కేసు ఆరో ప్రయత్నం
### తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్



హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరగానే నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పార్టీ పిరాయించిన ఎమ్మెల్యే స్థానాలకు ఈ ఏడాది ఉప ఎన్నికలు రావడం పక్కా అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఇవాళ ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ%ొ% స్పీకర్ తేల్చకుంటే పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సంక్రాంతి తర్వాత సుప్రీంకోర్టుకు వెళతామన్నారు.

హైదరాబాద్ %-% ఫార్ములా ఈ రేసు కేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని పునరుద్ఘాటించారు కేటీఆర్. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని.. కేసులో పసలేదని, అవినీతి లేనప్పుడు కేసు ఎక్కడిదని వ్యాఖ్యానించారు. కేసు వాదోపవాదాల్లో కోర్టులో జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. ఫార్ములా ఈ రేసు కేసు ఓ లొట్టపీసు కేసు అని ఎద్దేవా చేశారు. తనను ఎలాగోలా జైలుకు పంపాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగా ఫార్ములా ఈ రేసు కేసుతో ఆరో విఫల యత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కారు రేస్ కేసులో తనను అరెస్ట్ చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని కూడా అరెస్టు చేయాలన్నారు.

%ఈనెల 7న ఈడీ విచారణకు నేను హాజరయ్యే విషయమై తన న్యాయనిపుణులు నిర్ణయిస్తారన్నారని పేర్కొన్నారు కేటీఆర్. తనకు న్యాయస్థానాలపై నమ్మకం ఉందన్నారు. ఆర్ఆర్ఆర్ కాంట్రాక్టుల్లో రూ. 12వేల కోట్ల అవినీతి జరుగబోతుందన్నారు. బడా కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ నాయకులు వేల కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాగా, కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారన్నారు.

# చట్టప్రకారమే కూల్చివేతలు

(మొదటి పేజి తరువాయి)

ప్రకటనలోని వివరాలు ఈ విధం గా ఉన్నాయి.. కొందరు అక్రమార్కులు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం తో ప్రచారం చేస్తున్నారని హైడ్రా ఆరోపించింది. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని భగీరథమ్మ, తౌటాని కుంట చెరువుల్లో ఏళ్ల తరబడిగా సాగుతున్న ఆక్రమణలను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారని, ఆ ఆక్రమణలకు అడ్డుకట్ట వే యకపోతే ఆ ప్రాంతం పదేపదే ముంపునకు గురవుతూనే ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు.

స్థానిక వాణిజ్య దుకాణాల యజమానులు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, శిఖం పట్టేదార్లతో ఇటీవల జరిగిన సమావేశంతో పాటు అనేకసార్లు హెచ్చరికలు, నోటీసులు ఇచ్చినప్పటికీ, ఆక్రమణదారులు చెరువు భూమిని ఖాళీ చేయలేదనీ, అధికారులు కూడా ఖాళీ చేయించడంలో విఫలమయ్యారని హైడ్రా గుర్తించి చర్యలకు శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. భగీరథమ్మ చెరువు, తౌతానికుంటలో కూల్చివేతలు జీహెచ్ఎంసి చట్టంలోని సెక్షన్ 405ప్రకారమే చేశామని తెలిపారు.బుల్డోజర్ న్యాయం'పై ఇటీవల 'సుప్రీం కోర్టు' తీర్పుతో సహా చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించే హైడ్రా కూల్చివేతలు చేపట్టినట్టు వెల్లడించింది. అధికారిక నోటీసులు అవసరం లేనప్పటికీ, హైడ్రా నోటీసును జారీ చేసిందని రంగనాథ్ వివరించారు.శేరిలింగంపల్లి జోన్ పరిధి, మండలంలోని ఖాజాగూడ %-% నానక్ రామ్ గూడ ప్రధాన రోడ్డుకు ఇరువైపుల ఉన్న తౌతాని కుంట,, భగీరథమ్మ చెరువుల ఆక్రమణలతో పరిసర ప్రాంతాలను వర్షపు నీరు ముంచెత్తుతోందని స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. తౌతాని కుంట, భగీరథమ్మ చెరువుల ఆక్రమణల తొలగింపు విషయంలో వస్తున్న విమర్శలకు రంగనాథ్ బుధవారం వాస్తవాలను వివరించారు. ఫిర్యాదుల పరిశీలనకు జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులు వారిని విచారించినట్టు కమిషనర్ తెలిపారు. తౌటానికుంట, భగీరతమ్మ చెరువులకు ఎనిమిదేండ్ల క్రితమే ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను గుర్తించడానికి ప్రిలిమినరీ, ఫైనల్ నోటిఫికేషన్స్ ఇచ్చినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. గత 28డిసెంబర్ 2024న బుద్ధభవన్ లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో వాణిజ్యదుకాణాల ఓనర్లు, రియల్ ఎస్టేట్ డవలపర్స్, శిఖం పట్టదార్లతో సమావేశం ఏర్పాటు చేసిన హైడ్రా ఈ సమావేశంలో ఎఫ్‌టిఎల్/బఫర్ జోన్ సరిహద్దులను స్పష్టంగా పేర్కొంటూ తౌతాని కుంట, భగీరథమ్మ చెరువులో జరిగిన ఆక్రమణలపై స్క్రీన్ మీద గూగుల్ ఎర్త్‌లో స్పష్టంగా హైడ్రా అధికారులు వివరించారనీ రంగనాథ్ స్పష్టంచేశారు.

ఏస్ కార్పొ గ్రూపు ఈ మధ్యకాలంలో శిఖం పట్టాదారుడు మేకల అంజయ్య, ఇతరుల నుంచి 7ఎకరాల భూమిని తీసుకుని నిర్మాణాలు చేపట్టడంతోనే హైడ్రా కూల్చివేతలు చేపట్టిందని కమిషనర్ పేర్కొన్నారు. సదరు రియల్ ఎస్టేట్ కంపెనీ ఓనర్ సైతం హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారని రంగనాథ్ గుర్తుచేశారు. అయినా కూల్చివేతలపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారని ఆయన తెలిపారు. భగీరథమ్మ చెరువులో మట్టిపోసిన సంధ్య కన్ స్ట్రక్షన్ ఓనర్ శ్రీధర్ రావుపై రాయదుర్గం పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదుచేసినట్టు రంగనాథ్ తెలిపారు. వైన్ షాపు తొలగించకుండా ఇతర షాపులను తొలగించారని వస్తున్న ఆరోపణల్లో ఏలాంటి వాస్తవంలేదని ఆయన స్పష్టంచేశారు. వైన్ షాపుకు ప్రభుత్వం లైసెన్స్




జారీచేసిందని, ఈ షాపు వేరే ప్రాంతానికి మార్చాలని ఎక్సైజ్ శాఖను కోరినట్టు రంగనాథ్ వెల్లడించారు. వైన్ షాపుకు అనుబంధంగా షాపులను సైతం తొలగించామని ఆయన వివరించారు. శిఖం పట్టాదారులు మేకల అంజయ్యతో పాటు ఇతరులు చెరువు బఫర్ జోన్‌లో దుకాణాలు నడుపుతున్నారని, నిర్మాణ శిధిలాలతో చెరువును నింపడంతో పాటు రియల్ ఎస్టేట్ కంపెనీలతో వారు అభివృద్ధి ఒప్పందం కూడా చేసుకున్నారని కమిషనర్ రంగనాథ్ స్పష్టంచేశారు. ఇలాంటి విధానాలతో చెరువుల ఆక్రమణదారులందరూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని రంగనాథ్ పేర్కొన్నారు.చర్యలకు వారం రోజుల ముందుగానే సమావేశాలు నిర్వహించి, 3-4 రోజుల తర్వాత చెరువుల్లోని ఆక్రమణలను కూల్చివేస్తామని ముందుగానే హైడ్రా హెచ్చరించిందని, ఎఫ్‌టిఎల్/ బఫర్ జోన్‌లోని స్థలాలను ఖాళీ చేయమని కూడా హైడ్రా చెప్పిందని కమిషనర్ తెలిపారు. హైడ్రా నోటీసులు, సమావేశాలు నిర్వహించి హెచ్చరించిన తర్వాత కూడా ఎవరూ చెరువు స్థలాలను/ ఆక్రమణలను ఖాళీ చేయలేదని, డిసెంబరు 30న వారికి ఖాళీ చేయడానికి 24 గంటల సమయం ఇస్తూ మళ్లీ రాతపూర్వక నోటీసులు అందజేసినట్టు రంగనాథ్ తెలిపారు. ఎవరూ ఖాళీ చూయకపోవడంతోనే 31 డిసెంబర్ 2024న భగీరథమ్మ చెరువు, తౌతానికుంటలో ఎఫ్‌టిఎల్/బఫర్ జోన్‌ను ఆక్రమణలను హైడ్రా తొలగించినట్టు కమిషనర్ రంగనాథ్ తెలిపారు

# నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

హైదరాబాద్ జనవరి 1(జర్నలిస్ట్ వార్త ): టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.ు

# సూర్యాపేట జిల్లాలో విషాదం

## వ్యక్తిని బలిగొన్న భూ తగాదాలు

సూర్యాపేటజనవరి 1(జర్నలిస్ట్ వార్త ): సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భూతగాదాలు ఓనిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు పిలిచి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. ఈ విషాదకర సంఘటన చివ్వెంల మండలం లక్ష్మి తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన ధరావత్ శేషు(39)కు అదే తండాకు చెందిన తన ప్రత్యర్థులతో కొంత కాలంగా భూ వివాదాలు చేటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శేషు ప్రత్యర్థులు న్యూఇయర్ వేడుకలకు పిలిచి కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శేషు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చిల్లాపురం రామాలయంలో అభిషేక పూజ కార్యక్రమాలు



నలగొండ/ జనవరి 1( జర్నలిస్ట్ వార్త): మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలోని సీతారామాంజనేయ దేవాలయంలో బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని అభిషేకములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవాలయం చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు రాధిక దంపతులు ప్రత్యేక పూజలు చేసి గ్రామంలోని ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో గడపాలని ఆ దేవుని ప్రార్థించారు నూతన సంవత్సరం సందర్భంగా కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొనగా పూజారి ప్రత్యేక అభిషేకములు, పూజా కార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ సిరి ఇంఫ్రా డెవలపర్స్ యజమాన్యం సహకారంతో రామాలయం గుడి కమిటీ మెంబర్స్ ఫోటోలతో ముద్రించిన క్యాలెండర్ ను రామాలయం గుడి చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు రాధిక మా శెట్టి శివ, సాతునూరి వెంకటేష్, వనపర్తి సత్యనారాయణ, నీల రవి గార్లతో క్యాలెండర్ ఆవిష్కరించారు. చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిల్లాపురం సీతారామాంజనేయ గుడి కమిటీ మెంబర్స్ తో కూడిన క్యాలెండర్ ప్రింటింగ్ కోసం అడగగానే ప్రింటింగ్ చేయించి ఇచ్చిన సిరి ఇంఫ్రా డెవలపర్స్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు సహకరించిన గుడి కమిటీ మరియు గ్రామ ప్రజలకు భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామాంజనేయ ఆలయం చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు రాధిక, సాతునూరి అప్పారావు, సాతునూరి అంజయ్య, , కోట్ల శ్రీనివాస్, మలికంటి రేణు బాబు , జానపాటి శ్రీను డీలర్, కంచనపల్లి శ్రీనివాస్, మల్లికంటి వెంకటేశ్వర్లు లక్ష్మీనారాయణ, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, రామలింగయ్య,బాలరాజు, సైదాచారి, అనుముల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సత్తుపల్లి ఎమ్మెల్యే



కల్లూరు పట్టణం/జనవరి 1(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి క్యాంప్ ఆఫీస్ లో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులకు,సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు అందరికి నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నిరజా ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాగం ప్రభాకర్ చౌదరి,ఏనుగు సత్యం బాబు,పేరువంచ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిసర మోహన్ రెడ్డి,మట్టా రామకృష్ణ రాజబోయిన శ్రీను, తోట సుబ్బారావు,ముగ్గ వెంకటా పురం మాజీ సర్పంచ్ రావి పాపారావు,చింత కాయల పుల్లారావు,తదితర కాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న

## ఎంఆర్పిఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ






వర్ధన్నపేట/జనవరి1(జర్నలిస్ట్ వార్త): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బుధవారం ఎంఆర్పిఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ పాల్గొన్నారు.
నల్లబెల్లి సీయోను ప్రార్ధన మందిరంలో నూతన సంవత్సర వేడుకలకు హాజరై ,సంఘ పెద్దలచే సన్మానించి వారికి బట్టల పంపిణీ చేశారు. ఇల్లంద గ్రామంలో సంఘ కాపరి రాజు పాల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించగా నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఆర్పిఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ కు సంఘ పేదలు ఘనంగా సన్మానం చెశారు.

### ఎయిరిండియా విమానాల్లో వైఫై సౌకర్యం

న్యూఢిల్లీ,: టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా వైఫై ఇంటర్నెట్ సర్వీసులకు శ్రీకారం చుట్టింది. దేశీయ, విదేశీ విమాన సర్వీసుల్లో ఈ సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఎయిర్‌బస్ ఏ350, బోయింగ్ 787-9తో పాటు ఎంపిక చేసిన ఏ321 నియో విమానాల్లో ఈ సేవలు లభిస్తాయి. దేశీయంగా ఈ తరహా సేవలందిస్తున్న తొలి విమాన సంస్థ తమదేనని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వంటి అంతర్జాతీయ మార్గాల్లో నడుస్తున్న ఎయిర్‌బస్ ఏ350, ఎయిర్‌బస్ ఏ321 నియో, బోయింగ్ బి787-9 ఎయిర్ క్రాఫ్ట్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎయిరిండియా వై÷ సేవలను అందిస్తోంది. దీనికి కొనసాగింపుగా దేశీయంగానూ ఈ సేవలను ప్రారంభించినట్లు తెలిపింది. ల్యాప్‌టాప్, టా÷-లబెట్లు, ఐఓఎస్, ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ వంటి డివైజుల్లో ఈ వై÷ సేవలను ఆనందించొచ్చు. విమానం 10 వేల అడుగుల ఎత్తుకు చేరాక ఈ సేవలు లభిస్తాయి. ఒకేసారి పలు డివైజులను వై÷కి కనెక్ట్ చేయొచ్చు. తొలుత కాంప్లిమెంటరీగా ఈ సేవలు లభిస్తాయని, త్వరలో మరిన్ని విమానాల్లోనూ ఈ సేవలను ప్రారంభించనున్నట్లు ఎయిరిండియా తెలిపింది.

## చిల్లాపురం విక్టరీ ఫెలోషిప్ చర్చిలో

# నూతన సంవత్సర ప్రార్థనలు



నల్లగొండ/ జనవరి1 (జర్నలిస్ట్ వార్త): మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలోని విక్టరీ ఫెలోషిప్ చర్చిలో బుధవారం నూతన సంవత్సరం ప్రత్యేక ప్రార్ధనలు చేయగా పాస్టర్ జాషువా టైటస్ చర్చికి వచ్చిన విశ్వాసులని ఉద్దేశించి దేవుని వాక్యాన్ని వినిపించి ప్రార్థించారు 2025 నూతన సంవత్సరం ప్రతి ఒక్క కుటుంబానికి యేసు ప్రభువు దీవెనలు ఉంటాయని ప్రతిరోజు దేవుని స్తుతించి దేవుని కీర్తనలు విని దేవుని వాక్యం చదివిన యెడల వారి యొక్క కుటుంబం ఆనందంగా ఆరోగ్యంగా సుఖసంతోషాలతో,విజయాలతో నిండిపోవాలని పాస్టర్ జాషువా టైటస్ ప్రేయర్ చేసి ప్రతి భక్తులకి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి స్వీట్ మితాయి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషువా టైటస్, జానపాటి శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, పవన్, రేణుక, తదితర భక్తులు విశ్వాసులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## తెలిపిన కిసర మోహన్ రెడ్డి



కల్లూరు /జనవరి 1(జర్నలిస్ట్ వార్త): 2025 నూతన సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని, చేపట్టిన అన్ని కార్యక్రమాలలో విజయాలు సాధించాలని పాడి పంటలతో పేరువంచ ప్రజానీకం మంచి గా అభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నూతన సంవత్సర సందర్భంగా బుధవారం పేరువంచ గ్రామ పంచాయితీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర మోహన్ రెడ్డి .శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్/సంగెం/ జనవరి 1,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులకు ఆదేశించారు.బుధవారం సంగెం మండలం పల్లరుగూడ గ్రామంలో, చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట, జీడిగడ్డ తండా, కొనాపురం గ్రామాల్లో నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా ? అని అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లా మొత్తానికి 79 శాతం సర్వే నమోదైందని, సర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి సర్వేను వేగంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ వంద శాతం పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నారాయణపురం గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన కిసర వెంకటేశ్వర రెడ్డి




కల్లూరు/జనవరి 1(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండల పరిధిలో నారాయణపురం గ్రామ పంచాయితీ లో నూతన సంవత్సర పురస్కరించుకొని బుధవారం నారాయణ పురం గ్రామం లో చెర్చి లకు కేక్,స్వీట్లు పంపిణి చేసి నూతన సంవత్సర సందర్భంగా నారాయణ పురం గ్రామం పంచాయితీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి గ్రామంలో ఉన్న చర్చిలకు లడ్డు మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో గొల్లమందల రవికాంత్ మరియు నారాయణ పురం పెద్దలు పాల్గొన్నారు.

## చిల్లాపురం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన జానపాటి శ్రీనివాస్



నల్లగొండ/ జనవరి1 (జర్నలిస్ట్ వార్త): మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర సందర్భంగా బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన సంవత్సరంలోనే కష్టాల నుంచి నేర్చుకున్న పాఠాలు మీ భవిష్యత్తుకు వెలుగులు ప్రేరణ కావాలని కోరుకుంటూ కొత్త సంవత్సరంలో అడుగు పెడుతున్న మీరందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నాట్లు తెలిపారుమిర్యాలగూడ బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండలఅధ్యక్షులు జానపాటి శ్రీనివాస్ యాదవ్ చిల్లాపురం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోరు పనులు ప్రారంభించిన బిల్లా సుధీర్ రెడ్డి




రాయపర్తి/ జనవరి 1(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయం ఆవరణలో బోర్ పనులను బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి పనులకు బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా బోర్ పుల్ గా పడడంతో సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో బి.అర్.ఏస్. మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్, అశ్రఫ్ పాషా, గురునాథ%శీ% తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం జర్నలిస్ట్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





సత్తుపల్లి పట్టణం / జనవరి 1(జర్నలిస్ట్ వార్త ): ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బుధవారం ఏర్పాటు చేసినా విలేకరుల సమావేశం సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలు అందరికి, కాంగ్రెస్ శ్రేణులకు, ప్రభుత్వ అధికారులు కు, సత్తుపల్లి, సత్తుపల్లి నియోజకవర్గం ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు, కార్మికులకు, మహిళలకు, రైతు సోదరులకు, వ్యాపరస్తులకు, యువత కు, విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రైవేట్ ఉద్యోగులకు, చిరు, ఫుట్ పాత్ వ్యాపారస్తులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలి అని కోరుకున్నారు.2025 సంవత్సరం లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులకు, తోటి శాసనసభ్యులకు, రాష్ట్ర, జిల్లా,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మట్టా దంపతులు.

# నల్లబెల్లి లో పెంతకోస్తు చర్చ్ లో

# నూతన సంవత్సర వేడుకలు

## నూతన మనసుతో రూపాంతరం చెందాలి - పాస్టర్ సుమన్


















వర్ధన్నపేట/జనవరి 1(జర్నలిస్ట్ వార్త):
వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఏక్ లేషియా పెంతుకోస్తు చర్చిలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రతి ఒక్కరిని సోదాభావంతో గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి స్వీట్ మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం పేదవారికి బట్టల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం చేసి పండ్లు పంపిణి చేశారు. క్రీస్తు చెప్పిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. మనస్సు మార్చుకొని క్రీస్తు బోధలో ఉండాలని సూచించారు. నూతన సంవత్సరం అందరు సుఖ సంతోషాలతో ఉండాలని 2024 సంవత్సరంలో దేవుడు కాపాడి మంచి ఆరోగ్యం ఇచ్చారని 2025 సంవత్సరంలో యేసుక్రీస్తు దీవెనలు ఉండాలని రాష్ట్ర ప్రజలకు, జిల్లా ప్రజలకు, మండ ప్రజలను దేవుని యొక్క దీవెనలు ఉండాలని వారి సందేశం ఇచ్చారు. నూతన మనసుతో రూపాంతరం చెందాలని, చెడు అలవాట్లకు దూరంగా వుంటూ కుటుంబాని, తల్లి తండ్రులను గౌరవిస్తూ ప్రతి ఒక్కరితో సోదర భావంతో మెదలుకోవాలని
పాస్టర్ సుమన్ వాక్య సందేశం అందించారు.
అనంతరం ఆట పాటలతో చిన్నారులు అలరించారు. నూతన సంవత్సరం కార్యక్రమాన్ని సంఘ స్తులతో, క్రీస్తు భక్తుల తో డిసెంబర్ 31ఆల్ నైట్ ప్రార్థన, జనవరి నెల మెదటి రోజు క్రీస్తుకు ప్రత్యేక ప్రార్థనలు చేశామాన్నారు. ఘనంగా నిర్వహించి వేడుకలకు భక్త జనం తరలి వచ్చారానితెలిపారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు ఏలియా శారమ్మ, పుల్లయ్య సమాధానమ్మ , రజిత కుమార్,కరుణాకర్ విజయ, భాస్కర్ నవ్య జ్యోతి, కొమురయ్య వెంకటమ్మ, దయాకర్ కృష్ణవేణి, బాబన్న స్వరూప, పూలమ్మ సౌజన్య మధు,ఏలియా రజిత, మానస కుమార్,మౌనిక సునీల్, స్వర్ణ రమేష్,రూతమ్మ, బక్కమ్మ, గోలి పులమ్మ, క్రిస్టఫర్ పోలమ్మ, శోభ గోపాల్, శృతి, బిర్రు మమత, మనోహర్, కొమరమ్మ, మనీలా పెర్మయ్య, అవంతిక, సంఘ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఎస్సై హరిత ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏనుగు సత్యం బాబు



కల్లూరు పట్టణ/జనవరి 1(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి హరిత కు, పోలీస్ సిబ్బందికి కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు. బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమం లో పెద్ద బోయిన శ్రీనివాసరావు,రాజబోయిన శీను, తోట సుబ్బారావు, కంభంపాటి పుల్లా చారి ,తండు రాములు పలువురు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి/జనవరి1(జర్నలిస్ట్ వార్త):మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులక%శీ%టి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించి,తన పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని, ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్,పాలకుర్తి సోమేశ్వర దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,యూత్ అధ్యక్షుడు కోతి కళ్యాణ్,టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్,ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, గబ్బెట బాబు,భగవాన్,లేతాకుల యాదవ రెడ్డి, నర్సింహ మూర్తి,ఎల్లా రెడ్డి,యాకుబ్ నాయక్, సోమ్లు నాయక్, ఎండీ రఫిక్,రాజేంద్ర ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో

# నూతన సంవత్సరం సంబరాలు





ఖమ్మం బ్యూరో /జనవరి1(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర సంబరాలు బుధవారం నిర్వహించుకున్నారు.
ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కటింగ్ చేసి స్వీట్ మిఠాయి పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్లమెంట్ హడ్ హక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , మాట్లాడారు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలంగాణలో అధిక సంఖ్యలో సభ్యతాలు నమోదయాయని సంతోషం వ్యక్తం చేశారు, అందులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నుంచి అత్యధికంగా సభ్యత్వాలు నమోదు అయ్యి రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచినందుకు కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమం డిసెంబర్ 31తో ముగియనుండగా అభిమానుల కోరిక మేరకే ప్రియతమ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు ,మరొక 15 రోజులు సభ్యత్వాలు పొడిగింపు నిర్ణయించడం జరిగిందని అన్నారు, సకాలంలో చేసుకోలేని అభిమానులు ఈ 15 రోజులలో మీరు మీ కుటుంబ సభ్యులు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకొని భారీ సంఖ్యలో సభ్యత్వాలు తెలంగాణలో నమోదయ్యేలా తెలుగుదేశంపార్టీకి సహకరించాలని కోరారు, అనంతరం హరీష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అనేక పదవులు అనుభవించి పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయిన కార్యకర్తలు మాత్రం బలమైన శక్తిగా మారి పార్టీకి అండగా ఉంటూ పిలిస్తే పలికే విధంగా ఉండి సహకరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు, రాష్ట్రంలో 1, 50,000 పైచిలు కు సభ్యత్వాలు అయ్యాయని సంతోషిస్తూ తెలుగుదేశంపార్టీ పూర్వ వైభవాన్ని తీసుకురావాలని, ఒక ఖమ్మం నియోజకవర్గంలో సుమారు లక్ష సభ్యత్వాలు అవ్వాలని కార్యకర్తలను కోరారు, తెలంగాణ రాజకీయాల్లో బలమైన శక్తిగా పార్టీని నిలబెట్టాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్, మల్లెంపాటి అప్పారావు, రాజ రాజేశ్వరి, మందపల్లి రజిని, మంద వెంకటనారాయణ, మార్నిడు పుల్లారావు, నల్లమల రంజిత్, మందపల్లి కోటి, చంద్ర రవి, పాలడు కృష్ణ ప్రసాద్, కామ అనిత, కోనేరు రాణి, చావా రామారావు, , ప్రసాద్ ,రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వరంగల్ సి పి అంబర్ కిషోర్ జా







ఐనవోలు/జనవరి 1(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామిని బుధవారం వరంగల్ సి పి అంబర్ కిషోర్ జా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా మల్లికార్జున స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి శాలువాతో సన్మానించారు. ఈ ఈ సందర్భంగా వారి వెంట ఐనవోలు మండల ఎస్సై శ్రీనివాస్ పోలీస్ శాఖ సిబ్బంది ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై డీజీపీ, హైదరాబాద్ సీపీకి ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

జనవరి 1(జర్నలిస్ట్ వార్త ):
హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో గల సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్ఆర్సీ) నోటీసులు ఇచ్చింది. పుష్ప-2 విడుదల సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.
ఈ ఘటనపై నివేదిక ఇవ్వాలని పోలీసు బాసులను ఆదేశించింది. సీనియర్ ర్యాంక్ పోలీస్ అధికారితో ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని తెలిపింది. సంధ్య థియేటర్ ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె కొడుకు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# గత సంవత్సరం కంటే ఈసారి
# తగ్గిన ఐలోని మల్లన్న ఆదాయం

- నిర్వాహకులు ఆదాయానికి ఎలాంటి చింతన లేదు
- పట్టించుకునే ఉన్నత అధికారుల జాడే కనిపించదు
- ప్రస్తుతానికి నిర్వాహకులు ఆడింది ఆట పాడింది పాట
- ఆలయ సమీపంలో ప్రచారం అవుతున్న ఆరోపణలు



ఐనవోలు/జనవరి1,(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు దేవాలయం జాతర సందర్భంగా ప్రతి సంవత్సరానికి ఒకసారి టెండర్లు వేయడం దేవాలయ ఆదాయం సమకూర్చడం కోసమేనని ప్రచారంలోకి వస్తుంది. అసలు విషయానికి వస్తే ప్రతి సంవత్సరం మల్లన్న ఆదాయానికి మించిన ఆదాయం నిర్వాహకులకే వస్తుందన్న సంగతి చర్చగా మారింది. దేవాలయ ఆదాయం తగ్గించాలన్న, హెచ్చించాలన్న నిర్వాహకులుగా చలామణి అవుతున్న ఆ పుణ్యాత్ములకే సాధ్యమవుతుందని వాదన వినిపిస్తుంది. ఎందుకంటే టెండర్లు వేసేది ఆన్లైన్ అయినా ఆఫ్లైన్ అయినా పర్వాలేదు. టెండర్ వేసే దగ్గర ప్రతి ఒక్కరు ముందస్తుగా ఆలయ నిర్వహకులతో రహస్య సమావేశాలు ఏర్పాటై ఒప్పందాలు కుదుర్చుకున్న తర్వాతే టెండర్లు పూర్తవుతాయి. దాదాపుగా వేసిన టెండర్లలో రసీదు ధర కేవలం 25 రూపాయలు మాత్రమే ఉంటుంది. అనధికారికంగా వసూలు చేసేది 100 నుంచి 200 రూపాయలు ఇలా అడ్డగోలుగా సంపాదించే ఆదాయాన్ని లెక్కించాలంటే అంచనా దొరకడం లేదు. ఇలాంటి సందర్భాలపై కొంతమందికి అనుమానాలు కలిగిన ప్రయోజనం లేకపోవడంతో మండల పరిధిలో చర్చించుకుంటున్నారు. ఆన్లైన్ ఆఫ్ లైన్ దార వేసే టెండర్లతో వారికి పెద్దగా పని ఏముండదు. వారి రహస్య మార్గాలు వేరేలా ఉన్నప్పుడు వాటికోసం ఆరాటపడాల్సిన అవసరం వారికి లేక పోయింది. అందుకు నిదర్శనంగా గత సంవత్సరం కంటే ఈసారి ఐలోని మల్లన్న దేవాలయ ఆదాయం 10 లక్షల తగ్గిపోయింది. టెండర్ల రూపంలో ఆదాయం తగ్గిన, పెరిగిన ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వాటిని రూల్ చేయాలంటే కేవలం దేవాలయం నిర్వాహకులకే సాధ్యమవుతుంది. నిర్వాహకులకు తెలియకుండా టెండర్లు వేసే సాహసం ఎవరు చేసే ప్రసక్తి ఉండదు. ఎందుకంటే దాదాపు 3 నెలల పాటు నిర్వహించే జాతర ఏర్పాట్లలో దేవాలయ నిర్వాహకులను కాదని వారు చేసేది ఏమీ ఉండదు కాబట్టి, సాహసించేందుకు ఎవరు ముందుకు రారు. దేవాలయానికి సంబంధించిన లావాదేవీల విషయమై వారిదే ఆధిపత్యం. ఒకరు ఆదేశించడం, మరొకరు చిత్రీకరించడం గత కొన్ని సంవత్సరాలుగా ఇదే విధంగా జరుగుతుందని వాదన వినిపిస్తోంది. టెండర్లు వేసిన వారంతా దేవాలయ నిర్వాహకులకు బినామీలే అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా అదే ఆలయంలో స్థిరపడ్డ నిర్వాహకులు వారి వ్యక్తిగత సంపాదన కోసం మార్గాలు ఏర్పరచుకున్నారు. వారి ఆదాయం ఎలా వస్తుంది అన్న సందర్భంలో ఒక్కరైనా కనిపెట్టలేని విధంగా వారు వ్యవహరిస్తూ ఉంటారు. టెండర్లలో బినామీలను ఏర్పాటు చేసుకొని టెండర్ ద్వారా అధిక మొత్తంలో ఆదాయాన్ని సమకూర్చుకోవడం అలవర్చుకున్నారు. ఇలా వ్యవహరిస్తూ సంవత్సరాలు తరబడి కోట్లలో ఆదాయాన్ని జమ చేసుకున్నారు. టెండర్లలో వారు ఏర్పరచుకున్న బినామీలు ఎవరైతే ఉన్నారో వారితో చేతులు కలిపి అనధికారికంగా వారు సమకూర్చుకునే లెక్కకు మించిన ఆదాయాన్ని లెక్కించాలని చూస్తే సాధ్యమయ్యే పనికాదని విమర్శలు ఆలయ సమీపంలో ప్రచారంలో ఉన్నాయి.




## ఖోఖో పోటీల్లో బహుమతులు పొందిన విజేతలు




వరంగల్/జనవరి1,(జర్నలిస్ట్ వార్త): సీఎం కప్ పోటీలలో భాగంగా వరంగల్ జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలలో మహిళల విభాగంలో ఆసిఫాబాద్ జిల్లా జట్టు ప్రధాన బహుమతి, నల్గొండ జిల్లా ద్వితీయ బహుమతి, హైదరాబాద్ జిల్లా తృతీయ బహుమతి, రంగారెడ్డి జిల్లా జట్టు నాలుగవ స్థానాలను కైవసం చేసుకున్నారు. పురుషుల విభాగంలో హైదరాబాద్ జిల్లా జట్టు మొదటి స్థానాన్ని, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెండవ స్థానాన్ని, ఆదిలాబాద్ జిల్లా మూడవ స్థానాన్ని, నిర్మల్ జిల్లా జట్టు నాలుగో స్థానం పొందారని జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి ఓ ప్రకటనలో తెలిపారు.

## ఒంటినిండా బంగారంతో శ్రీవారిని దర్శించుకున్న భక్తుడు

### సోషల్‌మీడియాలో వీడియో వైరల్



తిరుమల, జనవరి 1(జర్నలిస్ట్ వార్త ): న్యూ ఇయర్ సందర్భంగా తిరుమల శ్రీవారిని ఓ భక్తుడు దర్శించుకోవడం ఇప్పుడు వైరల్‌గా మారింది. ఏడుకొండల వాడిని రోజుకు లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు కదా.. అందులో వింత ఏముందని అనుకుంటున్నారా! వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంలో వింత లేదు.. అయితే వచ్చిన భక్తుడు ఒంటి నిండా బంగారంతో రావడమే ఇప్పుడు అందర్నీ ఆకట్టుకుంటుంది. హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండా విజయ్ కుమార్ మంగళవారం నాడు ఇంటి నిండా బంగారంతో తిరుమలకు వచ్చాడు. దాదాపు 5 కిలోల బంగారు ఆభరణాలను ధరించి అతను శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా క్యూలైన్‌లో వేచి ఉన్న విజయ్‌కుమార్ ధరించిన భారీ ఆభరణాలు.. మిగతా భక్తుల దృష్టిని ఆకర్షించాయి. మెడలో, చేతికి ఉన్న భారీ ఆభరణాలను భక్తులు ఆసక్తిగా పరిశీలించారు. అయితే బంగారంపై తనకు ఆసక్తి ఎక్కువ అని.. అందుకే ఇలా భారీ ఆభరణాలు చేయించుకుని, ధరిస్తున్నానని విజయ్‌కుమార్ తెలిపారు.

## రాచకొండ పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

### దాదాపు 619 కేసులు నమోదు



హైదరాబాద్ జనవరి 01 జర్నలిస్ట్ జర్నీ న్యూస్ : దేశ వ్యాప్తంగా న్యూఇయర్ సంబరాలు అంబరాన్ని అంటాయి. న్యూఇయర్ సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. న్యూఇయర్ వేడుకల్లో నో ఆల్కహాల్ అంటూ పోలీసులు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తాగి వాహనాలు నడిపిన వారి పనిపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మందు సేవించిన వారిని పట్టుకున్నారు. వారిపై కేసులు కూడా నమోదు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. పెద్ద సంఖ్యలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు పోలీసులు. బుధవారం ఉదయం వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మందు సేవించి వాహనం నడిపిన అనేక మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో మద్యం సేవించిన అనేక మంది పోలీసులకు చిక్కారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. మల్కాజ్‌గిరి డివిజన్‌లో 230 కేసులు నమోదు కాగా భువనగిరి డివిజన్లో 84 కేసులు నమోదయ్యాయి. అలాగే ఎల్బీనగర్లో 232 కేసులు నమోదు అవగా.. మహేశ్వరంలో 47 కేసులు నమోదయ్యాయి. మరోవైపు పంజాగుట్టలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసులు పెద్ద షాకే తగిలింది. వెంగల్‌రావు పార్క్ వద్ద మద్యం సేవించి వెళుతుండగా ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తికి బ్రీత్ ఎన్‌లైజర్ టెస్ట్ నిర్వహించగా..
అందులో వచ్చిన సంఖ్య చూసి పోలీసులు అవాక్కయ్యారు. బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌లో 550 రీడింగ్ నమోదు అయ్యింది. 550 ఆల్కహాల్ రీడింగ్ రావడంతో ఆశ్చపోవడం పోలీసుల వంతైంది. వెంటనే ఆ వ్యక్తిపై కాప్స్ కేసు నమోదు చేశారు. అయితే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికి 550 పాయింట్స్ వచ్చిన ఆ వ్యక్తి మాత్రం.. తాను రేవంత్ అన్న తాలూకా అంటూ పోలీసుల ఎదుట బుకాయింపుకు దిగాడు.

## విజయవాడలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి మృతి

అమరావతి జనవరి 1(జర్నలిస్ట్ వార్త ): ఏపీలోని విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. విజయవాడలోని మార్టూరు మండలం దేగరమూడి సమీపంలో లారీ బైక్‌ను ఢీ కొట్టింది. బైక్‌పై వెళ్తున్న ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## షరతుల పేరుతో రైతుల నోట్లో మట్టికొట్టే యత్నం

### రైతుభరోసాపై హరీష్ రావు విమర్శలు



సంగారెడ్డి,: జనవరి 1(జర్నలిస్ట్ వార్త ): షరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పత్తి, చెరకు, పసుపు పంటలకు ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటున్నారు. కొండలు, గుట్టలు సాగు చేసే వారికి రైతు భరోసా రాదని చెబుతున్నారు. ఇప్పుడు రైతు భరోసాకు కూడా షరతులు పెడుతున్నారు.రైతు భరోసా కోసం రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారరంట. బడా కంపెనీలు, కార్పొరేట్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి షరతులు ఉండవు. రైతులను దోషిగా నిలబెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు? రైతులను మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఏ దరఖాస్తు లేకుండా భారాస ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. కాంగ్రెస్ నాయకుల చుట్టూ రైతులు తిరగాలని ఈ ప్రభుత్వం చూస్తోంది.
వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పినట్టు ఎకరానికి రూ.15వేల చొప్పున ఇవ్వాలి. వానాకాలం, యాసంగి పంటలకు కలిపి ఒకేసారి రూ.15వేల చొప్పున ఇవ్వాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మద్యం మత్తులో కరెంట్ స్తంభం ఎక్కిన యువకుడు

### హాయిగా తీగల మీద నిద్ర.. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆపేసిన స్థానికులు



అమరావతి జనవరి 1(జర్నలిస్ట్ వార్త ): : పీకలదాకా తాగిన తర్వాత మందుబాబులు వేసే చిందులు అన్నీ ఇన్నీ కావు.. వాళ్లు చేసే చేష్టలు నభూతో న భవిష్యత్తు అనిపించేలా ఉంటాయి. న్యూఇయర్ వేళ ఓ మందుబాబు చేసిన పని కూడా ఇప్పుడు అలాగే ఉంది. డిసెంబర్ 31కి దావత్ అని ఫుల్లుగా తాగిన ఓ మందుబాబు ఏకంగా పోల్ ఎక్కి కరెంటు తీగలపైనే పడుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం ఎం.సింగపురంలో మంగళవారం నాడు ఓ మందుబాబు హల్‌చల్ చేశాడు. డిసెంబర్ 31 అని పొద్దున్నే తాగేశాడు. అయినా చాలకపోవడంతో మందుకు డబ్బు కావాలని ఇంటికెళ్లి వాళ్ల అమ్మను అడిగాడు. కానీ ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో కోపంలో బయటకు వెళ్లిన అతను.. దగ్గరలో ఉన్న కరెంటు పోల్ ఎక్కేశాడు. మద్యం మత్తులో అతను విద్యుత్ స్తంభం ఎక్కడం చూసిన పలువురు అతని దగ్గరకు పరిగెత్తారు. కానీ వాళ్ల మాటలేమీ పట్టించుకోకుండా అతను పైకి ఎక్కేశాడు. దీంతో కరెంటు తీగలు ముట్టుకుంటాడేమో అన్న భయంతో స్థానికులు ట్రాన్స్‌ఫార్మర్ ఆపేశాడు.